క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలోని ఓ బాధిత కుటుంబానికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి అందజేశారు. నాయకులు జగడం పోశన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత కోసం హోమం



నిజామాబాద్‌నాగారం: జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత క్షేమం కోసం జాగృతి ప్రతినిధులు సుదర్శన హోమం చేయించారు. నగరంలోని చక్రం గుడిలో ఆదివారం జాగృతి రాష్ట్ర కార్యదర్శి నరాల సుధాకర్ ఆధ్వర్యంలో ఆచార్యులు శ్రీమాన్ నర్సింహమూర్తి(నాని) స్వామి సమక్షంలో సుదర్శన హోమం చేయించారు. ఎమ్మెల్సీ కవిత ప్రజా సేవలో ఎటువంటి ఆటంకాలు రాకుడదని, నర దిష్టి తగలవద్దన్నారు. కవిత శత్రువుల వాంఛ వినాశనం కోసం ప్రత్యేకంగా హోమం చేసినట్లు తెలిపారు.

ఎస్సెస్సీ విద్యార్థులకు వీడ్కోలు సభ



ధర్పల్లి: మండలంలోని రామడుగు గ్రామంలో గల శ్రీ విజ్ఞాన్ హైస్కూల్‌లో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్సై వంశీకృష్ణారెడ్డి హాజరై, మాట్లాడారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం



డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని మానవతసదన్‌లో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నేతలు సదన్ పిల్లలతో కలిసి కేక్‌ను కట్ చేసి, పంచిపెట్టారు. పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు జక్కుల కరుణాకర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రాజన్న రాజ్యం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకులు పురం మోహన్, కొండ అరుణ్‌కుమార్, అశ్వక్, రమేష్, సాయిబాబా, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడు విశాల్‌కు సన్మానం



నిజామాబాద్ సిటీ: ఇటీవల జరిగిన ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ జాతీయ ఎన్నికల్లో నగరానికి చెందిన మానసిక వైద్యుడు విశాల్ డైరెక్ట్ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. దీంతో ఆయన రాష్ట్రానికి 2023 నుంచి 2026వరకు డైరెక్ట్ కౌన్సిల్ మెంబెర్‌గా ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కింది. ఈసందర్భంగా హైదరాబాద్‌లోని దక్కన్ మెడికల్ కళాశాలలో ఆదివారం ఇండియన్ సైకియాట్రిక్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో విశాల్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ కల్నల్ ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ జార్జిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై అనుచిత వ్యాఖ్యలు సరికావు

ఖలీల్‌వాడి: మహిళలపై పలువురు ప్రజాప్రతినిధులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ ఒక ప్రకటలో తెలిపారు. ఇటీవల ఓ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే ఓ మహిళా సర్పంచ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సర్వ సమాజం తలదించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

- నగరంలో డ్రెయినేజీలను కబ్జా చేసి ఇళ్ల నిర్మాణం
- పట్టించుకోని ప్లానింగ్ అధికారులు

నిజామాబాద్‌నాగారం: నగరంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతునే ఉన్నాయి. అలాగే కాలువలు, డ్రెయినేజీలను సైతం కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అయినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. దీంతో కబ్జాదారులు యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు, కబ్జాలకు పాల్పడుతున్నారు.

అధికారం ఉంటే కబ్జా..

నగరంలోని 45వ డివిజన్‌లోని వినాయక్‌నగర్‌లో ఓ ప్రజాప్రతినిధి పెద్ద డ్రెయినేజీని కబ్జా చేసేశారు. నిబంధనల ప్రకారం డ్రెయినేజీ వరకే నిర్మాణం చేపట్టాల్సి ఉండగా.. డ్రెయినేజీని దాటి నిర్మాణం చేపట్టారు. ఏకంగా కబ్జాపైనే నిర్మాణం చేపట్టడంతో స్థానికులు,నగరవాసులు కంగుతింటున్నారు. వినాయక్‌నగర్‌కాలనీలో ప్రజల ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు, వరదనీరు ఈ డ్రెయినేజీ ద్వారానే పులాంగ్‌వాగులోకి వెళుతుంది. కానీ అక్రమ నిర్మాణ సమయంలో డ్రెయినేజీలో మురుగు నీరు నిలిచిపోయింది. దీంతో స్థానికులు మున్సిపల్ కమిషనర్‌కు, అధికారులకు ఫిర్యాదు చేశారు. సామాన్య వ్యక్తులు కబ్జాలు చేస్తే అధికారులు వేధింపులు, చర్యలు తీసుకుంటారు. కానీ అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు కబ్జా చేస్తే మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



వినాయక్‌నగర్‌లో డ్రెయినేజీని దాటి నిర్మించిన అక్రమ నిర్మాణం

పార్టీ మారితే మాఫీ..

స్థానికులు ఫిర్యాదు చేయడంతో కమిషనర్ సీరియస్ అయ్యారని తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధి ప్రతిపక్షంలో ఉన్న పార్టీ నుంచి అధికార పార్టీలోకి చేరారు. దీంతో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు చెత్తబుట్టలోకి వెళ్లిందని అందరు చర్చించుకుంటున్నారు. భారీ డ్రెయినేజీ కబ్జా చేసి నిర్మాణం చేసినప్పుడే సంబంధిత అధికారులు స్పందించలేదు. దర్జాగా డ్రైనేజీపై ర్యాంపు వేసి నిర్మాణం చేస్తున్నారు. దీంతో అధికారులు తీరుపై నగరవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమార్కులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాడాలి

ఖలీల్‌వాడి: కార్మిక సమస్యల పరిష్కారానికి పోరాడాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. నగరంలోని రైల్వేకమాన్ వద్ద గల పాత అంబేడ్కర్ భవనంలో ఆదివారం ఐఎఫ్‌టీయూ 9వ మహాసభలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. కార్మికుల సమస్యలతో పాటు రాజకీయ పరిణామాలపై కార్మికులను చైతన్యం చేసి పోరాడాలని సూచించారు. రాజ్యాంగంలో కల్పించబడ్డ కనీసవేతనం, సమానపనికి సమాన వేతనం నేటికి కార్మికులకు అందట్లేదన్నారు. జిల్లా అధ్యక్షుడు పుట్ట వరదయ్య, సీపీఎంఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి భాస్కర్, గంగులు, సుభద్ర, గంగారెడ్డి, గంగాధర్ తదితరులు ఉన్నారు.

జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక..

ఐఎఫ్‌టీయూ 9వ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నికున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వరదయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా శివరాజు, భూమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, సహాయ కార్యదర్శులుగా దుడ్డు గంగాధర్, లక్ష్మణ్‌గౌడ్, కోశాధికారిగా సురేష్, కార్యవర్గ సభ్యులుగా చిన్న నర్సయ్య, సంగెపు సాయిలు, అబ్బయ్య, శంకర్, శివ, రాజ్‌కుమార్, నర్సయ్య ఎన్నికయ్యారు.



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

తెయూలో అవినీతిని అరికట్టాలి

నిజామాబాద్‌అర్బన్: తెలంగాణ యూనివర్సిటిలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని, లేదంటే మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఇల్లును ముట్టడిస్తామని తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు పేర్కొన్నారు. నగరంలో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సంఘ నాయకులు మాట్లాడారు. తెయూలో అవినీతి జరుగుతుంటే ప్రజాప్రతినిదులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి తెయూలో అవినీతిపై విచారణ జరిపించాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు భానుచందర్, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యార్థి సంఘ నాయకులు

ప్రజల దృష్టిని మరల్చడానికే ఆరోపణలు

పెర్కిట్(ఆర్మూర్): లిక్కర్ స్కాం వ్యవహారంలో ఎమ్మెల్సీ కవిత ఎదుర్కొంటున్న ఈడీ విచారణ నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే బీఆర్‌ఎస్ నాయకులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఆందోళనలకు దిగుతున్నారని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహరెడ్డి అన్నారు. పెర్కిట్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలపై బీఆర్‌ఎస్ నాయకులు ఎప్పుడు పెదవి విప్పలేదన్నారు. కానీ కవిత విషయంలో తెలంగాణ యాసలో స్పందించిన బండి సంజయ్ మాటాలను వక్రీకరిస్తూ రాద్ధాంతం చేస్తున్నారన్నారు. లిక్కర్‌స్కాం వ్యవహారంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవితను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు జెస్సు అనిల్, నాయకులు ఖాందేశ్ ప్రశాంత్, సాయి, ప్రశాంత్, ఉదయ్, వాసు, తిరుపతి, పోశెట్టి, గణేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

బండి సంజయ్‌ను అరెస్టు చేయాలి



కోటగిరిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

వర్ని/రుద్రూర్/రెంజల్/ఎడపల్లి: ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు ఆదివారం పలు మండలాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. వర్ని, కోటగిరి, రెంజల్ పోలీస్ స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నేతలు సంజయ్‌పై ఫిర్యాదు చేశారు. అలాగే పలు మండలాల్లో బండి సంజయ్ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి, దహనం చేశారు. ప్రధాన రహదారులపై రాస్తారోకో, ధర్నాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కల్యాపూర్ గ్రామంలో..

కబ్జా భూమిని స్వాధీనం చేసుకోవాలి

మాక్లూర్: మండలంలోని మాణిక్‌భంబార్ శివారులో కబ్జాకు గురైన సుమారు 2ఎకరాల 20గుంటల ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులు కబ్జా స్థలాన్ని ఆదివారం పరిశీలించారు. జాతీయ రహదారికి పక్కన ఉన్న ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతుంటే అధికారులు పట్టించుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించి కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. నాయకులు కొండ గంగాధర్, సాయిలు, శ్రీనివాస్, గోపి, అశోక్, ఎల్లయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

సమాచారం..

నేడు బీడీ కార్మిక సంఘ మహా సభలు

ఖలీల్‌వాడి: నగరంలో నేడు, రేపు తెలంగాణ ప్రగతిశీల బీడీకార్మిక సంఘం మహాసభలు నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రగతిశీల బీడీ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు భూమన్న ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 13న రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి ఊరేగింపు ఉంటుందన్నారు. అలాగే కోటగల్లీలోని భగత్‌సింగ్ చౌరస్తా వద్ద బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. 14న గాయత్రి నగర్‌లోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో ప్రతినిధుల సభ నిర్వహిస్తామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలో టౌన్–2 పరిధిలో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా సోమవారం కరెంట్ కోత విధిస్తున్నట్లు టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. డీ–2 పరిధిలో గోశాల, మార్వాడిగల్లీ, రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, దేవిరోడ్, గాంధీగంజ్, డీ–3 పరిధిలో సంజీవయ్యకాలనీ, అంబేద్కర్‌కాలనీ, దుబ్బ, డీ–9 పరిధిలో సుభాష్‌నగర్, పాములబస్తీ, కంఠేశ్వర్, పాలిటెక్నిక్, బ్యాంక్‌కాలనీలల్లో ఉదయం 7.30గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

విద్యుత్ స్తంభాన్ని సరిచేశారు



విద్యుత్ అధికారులు సరిచేసిన స్తంభం

సాక్షి ఎఫెక్ట్..

సిరికొండ: మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామశివారులో వంగిపోయిన విద్యుత్ స్తంభాన్ని ట్రాన్స్‌కో అధికారులు ఆదివారం సరిచేశారు. వంగిపోయిన విద్యుత్ స్తంభంపై 'సాక్షి'లో అటెన్షన్ ప్లీజ్ పేరిట ఆదివారం కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి గడ్కోల్ సెక్షన్ ఏఈ శివకుమార్ స్పందించి వంగిపోయిన విద్యుత్ స్తంభాన్ని సరిచేయించారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌ను జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ, బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు ఆదివారం 84వ రోజు కొనసాగాయి. దీక్షల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగారెడ్డి, న్యాయవాదులు అడ్లూరి శ్రీనివాస్, శ్రీధర్ బాబు కూర్చున్నారు. బోధన్‌ను జిల్లాగా ప్రకటించే వరకు దీక్షలు కొనసాగుతాయని వారు పేర్కొన్నారు.

సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని దత్తాపూర్ గ్రామంలో ఆదివారం నాయకపోడు సంఘ భవన నిర్మాణానికి సర్పంచ్ నాగరాజ్ భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, నాయకపోడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్‌చందర్, మన్నె సాగర్, నారాగౌడ్, మహేష్, రవి, రాకేష్ పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం



రుద్రూర్ (కోటగి రి): ప్రసవం కోసం ఓ గర్భిణీ ఆదివారం అంబులెన్స్‌లో ఆస్పత్రికి వెళుతుండగా మార్గమధ్యలో 108 అంబులెన్స్‌లో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. వివరాలు ఇలా.. కోటగిరికి చెందిన సౌజన్యకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. 108 సిబ్బంది సౌజన్యను కోటగిరి ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో అంబులెన్స్‌లోనే బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి, బిడ్డను ఆస్పత్రిలో చేర్చారు.

రోడ్డు పనులు ప్రారంభం

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామంలో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ బండమీది జమున ప్రారంభించారు. ఎంపీటీసీ రాజ్ కుమార్, సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్..

వృథా అవుతున్న నీరు..



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండలో వాటర్ ట్యాంకు వద్ద నీరు రోడ్డుపై వృథాగా ప్రవహిస్తున్నాయి. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటర్ ట్యాంకు నీరు రోడ్డుపై రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: మనోహర్, గ్రామ కార్యదర్శి, తొర్లికొండ

ఫోన్ నంబర్ : 9441834224

మహా సభలను జయప్రదం చేయాలి

ధర్పల్లి: నిజామాబాద్‌లో నిర్వహించనున్న బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి పద్మ, నాయకులు బాలయ్య పిలుపునిచ్చారు. మండలం కేంద్రంలోని యూనియన్ ఆఫీసులో ఆదివారం వారు మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పద్మ మాట్లాడుతూ.. మహాసభల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్ మార్క్స్, మహిళా నేతలు నవనీత, పద్మ, రేణుక, సునీత తదితరులు ఉన్నారు.



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



శ్రీకృష్ణ విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న మిట్టాపల్లి గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు

డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ మందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ఆదివారం రెండోరోజు ఘనంగా కొనసాగాయి. ఈసందర్భంగా ఆలయంలో యజ్ఞాచార్యులు మఠ్రిపల్లి శ్రీధరాచార్యుల పర్యవేక్షణలో ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సర్పంచ్ తేలు గణేష్, ఉప సర్పంచ్ సరస్వతి కిషన్, ఎంపీటీసీ బాల గంగాధర్, ఆలయ కమిటీ చైర్మన్ గోపు వెంకన్న, మాసిపెద్దిరవి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న భక్తులు

ముగిసిన రామకృష్ణారెడ్డి అంత్యక్రియలు

డిచ్‌పల్లి: నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) మాజీ చైర్మన్ నల్లూరి రామకృష్ణారెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందగా.. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. నగరంలోని ద్వారకనగర్ సార్వజనిక్ స్మశానవాటికలో అంత్యక్రియలు పూర్తి చేశారు. కుటుంబసభ్యులు, బంధువులతో పాటు రాంపూర్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అంత్యక్రియల్లో పాల్గొని రామకృష్ణారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	57,550	వెండి (కిలో)	68,000
22 క్యారెట్స్	53,414		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	30	క్యాప్సికం	30	50
బెండకాయ	50	70	గాజరుగడ్డ	12	25
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	25	40	దోసకాయ	10	20
బీర్నీసుకాయ	35	50	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	10	20	గోబిపువ్వు	15	30
పాలకూర	10	20	బీట్‌రూట్	20	40
మెంతికూర	25	50	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	15	30	చిక్కుడుకాయ	50	70
పుదీనా	20	40			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్–1– బలగం– 1.40, 7.30
ఆర్.ఆర్.ఆర్. (తెలుగు)–10.10 సార్– 4.30,10.20
స్క్రీన్–2– తు జూఠి మై మక్కార్(హిందీ)10.25
65–ఇంగ్లీష్–2డీ–1.45 4.40,10.40
ఆర్ఆర్ఆర్–(తెలుగు)– 7.00
స్క్రీన్–3– తు జూఠి మై మక్కార్(హిందీ)
1.30, 4.35, 7.40, 10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్–1– తు జూఠి మై మక్కార్(హిందీ)
11.40,3.10 ,6.40,10.10
స్క్రీన్–2 – తు జూఠి మై మక్కార్(హిందీ)
9.50,1.20,10.40
బలగం–4.50 సార్ –1.50, 7.40
స్క్రీన్–3– 65 (తెలుగు) – 11.15
దోచేవారెవరు రా –1.30 టాక్సీ–4.05
ఆర్ఆర్ఆర్ (తెలుగు) – 6.50
స్క్రీన్–4– సీఎస్ఐ సమతా–(తె),1.50
స్క్రీమ్–6(ఇంగ్లీష్) – 4.40, 9.40
65(ఇంగ్లీష్)–7.25

దేవి – సార్
నటరాజ్ – 65
లలితామహల్ – ఆర్.ఆర్.ఆర్
విజయ్ – బలగం